# మహనీయుల స్ఫూర్తిని కొనసాగించాలి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య
- రేఘడిగణాపూర్ గ్రామంలో అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ



అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఆవిష్కరించి అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 10 : మహనీయులు చూపిన దారి అనుసరణీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని రేఘడిగణాపూర్ గ్రామంలో మంగళవారం భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎంపీపీ విజయలక్ష్మి, సర్పంచ్ నర్సింహులుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ దేశానికి దశ, దిశ నిర్దేశం చేశారని, చిన్న రాష్ట్రాల సాధనలో ఆయన పాత్ర కీలకమన్నారు. ప్రపంచంలోని దేశాల్లో పవర్‌ఫుల్ రాజ్యాంగం మనదే అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాస్తే, బాబూ జగ్జీవన్‌రామ్ రిజర్వేషన్లు పటిష్టం చేసి అందరికీ సమాన హక్కుల సాధకు ఎనలేని కృషి చేశారన్నారు. అంబేద్కర్ వ్యక్తి కాదని సమాజానికి ఓ శక్తి అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ దళితుల అభ్యున్నతికే కాకుండా, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పని చేసిన మహనీయులు అని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహామండలి చైర్మన్ పులుమామిడి నారాయణ, ఆలిండియా అంబేద్కర్ యువ జన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహులు, ఎంపీటీసీ సున్నపు వసంతం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, రైతు బంధు సమితి కౌకుంట్ల అధ్యక్షుడు నాగార్జున రెడ్డి, సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, వెంకటయ్య, వెంకటేశం గుప్తా, ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రాంరెడ్డి, వెంకట్ రెడ్డి, అంబేద్కర్ యువ జన సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కష్టపడితే విజయం సులభం

షాద్‌నగర్‌టౌన్, అక్టోబర్ 10: యువత తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించే విధంగా పట్టుదలతో కష్టపడితే విజయం సులభమవుతుందని శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి అన్నారు. షాద్‌నగర్ యువ సైనిక్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొంది పోలీస్, ఆర్మీలో ఉద్యోగాలను సాధించిన యువతను అడిషనల్ డీసీపీ రామ్‌కుమార్, ఏసీపీ రంగస్వామితో కలిసి మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత విద్యార్థి దశ నుంచే పట్టుదలతో చదువుకుని అనుకున్న లక్ష్యాన్ని సాధించే విధంగా ముందుకు సాగాలన్నారు. చదువుతో పాటు పట్టుదల, కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE : R.R. DIST : AT IBRAHIMPATAN**
**S.O.P. No. 2 OF 2023**

**Between:**
1) Gunukula Buggaiah, S/o. Gunukula Yellaiah, Aged 69 years, Occ: Agril,
2) Gunukula Andalu, W/o. Gunukula Buggaiah, Aged 59 years, Occ: Agril, Both are R/o. H.No. 4-5 Polkampally Village, Ibrahimpatan Mandal, R.R. District. ...Petitioners

AND

1) The Regional Transport Authority, Ibrahimpatan Office At Manneguda Village, Abdullapurmet Mandal, R.R. District.
2) All concerned ...Respondents

Please take notice that, the the petitioners filed by the petition for seeking to declare the petitioners as successors of late **Gunukula Suresh, S/o. Gunukula Buggaiah,** who died on 23-02-2019 in respect of below mentioned the suit schedule of property and the above case is posted on **20-10-2023.** If anybody having any objections, claims whatsoever may appear before the above said Court at 10-30 A.M. on the above mentioned date, failing which matter will be decided ex-parte.

**SCHEDULE OF PROPERTY**
Vehicle i.e., EICHER 10.95 RHD H CAB HSD BS IV bearing No. AP01Y6129, its Chassis No. MC229HRCOCC246993, Engine No. E483CDCC567982.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/- **DESHAMONI JAGAN, T.SAI KUMAR, G.BHANU KUMAR**
Advocates, Ibrahimpatan, R.R. Dist.,
**Cell No. 9849072118.**

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



మాడ్గుల, అక్టోబర్10 : మండల పరిధిలోని కాశగూడెం గ్రామానికి చెందిన హుసేన్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి బృందం సభ్యులు మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యూసుఫ్, రహీం, జాఫర్, కాశీం, దాహుద్ పాల్గొన్నారు.

# పథకాలను క్షేత్ర స్థాయిలో వివరించాలి

మొయినాబాద్, అక్టోబర్ 10 : అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు డి మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రెడ్డిపల్లి, చిన్నమంగళారం, మోత్కుపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ మండల నాయకులు పర్యటించి ఆయా గ్రామాల పార్టీ ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎన్నికల్లో పాటించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 10 ఏండ్లలో ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని సూచించారు. 50 రోజుల పాటు కార్యకర్తలు, నాయకులు గ్రామాలను వదలకుండా ప్రజల మధ్య ఉండాలన్నారు. ప్రజలను ఓటు అడిగే హక్కు బీఆర్‌ఎస్‌కే ఉందని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు జయవంత్, ప్రధాన కార్యదర్శి నర్సింహ్మా, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఏ రావూఫ్, డైరెక్టర్ బిక్షపతిగౌడ్,, మోత్కుపల్లి సర్పంచ్ రత్నం, ఉపసర్పంచ్ కిరణ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మొర శ్రీనివాస్, ఎంపీటీసీ మల్లేశ్, బీఆర్‌ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు అంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న గ్రామ కార్యకర్తలు

**కావలెను**
**WALK-IN-INTERVIEW**
CMR SHOPPING MALL The joy of life

దక్షిణ భారతదేశంలో అతిపెద్ద గ్రూప్ సి.ఎం.ఆర్. షాపింగ్ మాల్ షాద్‌నగర్‌లో త్వరలో ప్రారంభించనున్నాము. మా షాపింగ్‌మాల్‌లో పనిచేయుటకు శ్రద్ధ, సత్‌ప్రవర్తన, అంకిత భావంతో పనిచేసే ఆసక్తి కలిగిన అభ్యర్థులకు సదావకాశం.

టెక్స్‌టైల్స్ విభాగం

| | |
|---|---|
| ఫ్లోర్ సూపర్‌వైజర్స్ (టీమ్ లీడర్స్) (M/F) | టెక్స్‌టైల్స్‌లో 5 సం॥ల అనుభవం, వయస్సు : 25 నుండి 35 సం॥, తెలుగు భాషలో ప్రావీణ్యం కలిగియుండవలెను. శారీస్, చుడీదార్స్, డ్రెస్ మెటీరియల్స్, వెస్ట్రన్‌వేర్, కిడ్స్ రెడీమేడ్స్, మెన్స్ రెడీమేడ్స్, కాస్మెటిక్స్ విభాగాలలో. అర్హత: ఇంటర్. |
| సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) హెల్పర్స్ (M/F) | టెక్స్‌టైల్స్‌లో 3 సం॥ల అనుభవం, వయస్సు : 25 నుండి 35 సం॥, తెలుగు భాషలో ప్రావీణ్యం కలిగియుండవలెను. శారీస్, చుడీదార్స్, డ్రెస్ మెటీరియల్స్, వెస్ట్రన్‌వేర్, కిడ్స్ రెడీమేడ్స్, మెన్స్ రెడీమేడ్స్, కాస్మెటిక్స్, ఫ్యాషన్ జ్యూయలరీ విభాగాలలో. |
| రిసీవింగ్ స్టాఫ్ (Female) | డిగ్రీ కలిగిఉండి, కనీసం 3 సం॥ అనుభవం కలిగి తెలుగు, ఇంగ్లీషు భాషలు అనర్గళంగా మాట్లాడవలెను. వయస్సు: 25 నుండి 35 సం॥ |
| బిల్లింగ్ స్టాఫ్ (M/F) | టెక్స్‌టైల్స్‌లో 3 సం॥ల అనుభవం, వయస్సు : 25 నుండి 35 సం॥లు, కంప్యూటర్ బిల్లింగ్ నందు అనుభవం కలిగి, ఏదైనా డిగ్రీ కలిగియుండవలెను. |
| హెచ్. ఆర్. (M/F) | 3 సం॥ల అనుభవం, వయస్సు : 25 నుండి 35 సం॥లు, అర్హత : MBA / MHRM |
| స్టోర్-VM - (M/F) (Visual Merchandiser) | విజువల్ మర్చంటైజింగ్ విభాగంలో 1-2 సం॥ల అనుభవం, వయస్సు : 25 నుండి 30 సం॥లు, అర్హత : ఫ్యాషన్ డిజైనింగ్‌లో డిప్లమో / డిగ్రీ కలిగియుండవలెను. |
| టెక్నికల్ సపోర్ట్ (IT) (Male) | 3 సం॥ల అనుభవం, వయస్సు : 25 నుండి 40 సం॥లు, కంప్యూటర్ హార్డ్‌వేర్ & నెట్‌వర్కింగ్ విభాగాలలో అనుభవం కలిగియుండవలెను. |
| సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ / గార్డ్స్ (Male/Female) | 3 సం॥ల అనుభవం, వయస్సు : 25 నుండి 35 సం॥లు, సెక్యూరిటీలో అనుభవం కలిగియుండవలెను. |
| అడ్వర్‌టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ (M) | డిగ్రీ కలిగిఉండి, కనీసం 3 సం॥ పబ్లిసిటీ విభాగంలో అనుభవం కలిగి వయస్సు: 25 నుండి 35 సం॥ |
| ఎలక్ట్రీషియన్ (M) | ఐ.టి.ఐ. కలిగిఉండి, కనీసం 3 సం॥ ఎలక్ట్రికల్, ఎ.సి. & జనరేటర్ విభాగాలలో అనుభవం కలిగి వయస్సు: 25 నుండి 35 సం॥ |

ఆకర్షణీయమైన జీతాలు, PF, ESI, బోనస్ మరియు ఇన్సెంటివ్ ఇవ్వబడును

ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ బయోడేటా, 2 పాస్‌పోర్ట్ సైజు ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్ మరియు గత అనుభవం కలిగియున్నయెడల దానికి సంబంధిత ప్రూఫ్‌తో రావలెను.

తేది : 12 & 13 అక్టోబరు - 2023

సమయం: ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 7.00 గం॥వరకు
అభ్యర్థులు నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చు

ఇంటర్వ్యూ జరుగు స్థలం
శివదత్త గార్డెన్స్
బి.ఎస్.ఎన్.ఎల్. ఆఫీస్ ఎదురుగా, హీరో హొండా షోరూమ్ ప్రక్కన, షాద్‌నగర్

90594 86576, 77993 09998, 7670901553, 9985307997

Email: hr@cmrvizag.com



కేశంపేట : వాల్‌పోస్టర్లను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది



చేవెళ్లటౌన్: వాల్‌పోస్టార్ల పైన పెయింటింగ్ వేయిస్తున్న అధికారులు

# ఎన్నికల కోడ్.. పొలిటికల్ పోస్టర్ల తొలగింపు

కేశంపేట, అక్టోబర్ 10 : రాష్ట్రంలో అంసెబ్లీ ఎన్నికల కోడ్ సోమవారం నుంచి అమలులోకి రావడంతో మండలంలోని గ్రామాల్లో అధికారులు ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. గ్రామాల్లో ఇదివరకు రాజకీయ పార్టీల నాయకులు తమకు మద్దతుగా గోడలపై ఏర్పాటు చేసుకున్న వాల్‌పోస్టర్లను అధికారులు ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బంది చేత తొలగిస్తున్నారు. న్నికల నియమావళికి విరుద్ధంగా ప్రవర్తించకూడదని సూచించారు.

**చేవెళ్లటౌన్:** ఎన్నికల కోడు రావడంతో మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకుల వాల్ పోస్టర్లు, బ్యానర్లను అధికారులు తొలగించారు. ఎన్నికల నియమావళి నిబంధనలను పాటించాలని కోరారు.

## గ్రామస్తుల ఫిర్యాదు



మొయినాబాద్, అక్టోబర్ 10 : దాతల ఆర్థిక సాయంతో గ్రామంలో వేసిన డ్రైనేజ్ పనులకు ఎంబీ రికార్డు ఏ మాత్రం చేయవద్దని కాశీంబౌలి గ్రామస్తులు పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ అధికారులకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కాశీంబౌలి గ్రామంలో అంతర్గత మురుగు కాలువ నిర్మాణం నల్ల నర్సింహారెడ్డి కొట్టం వెనుకాల నుంచి కుమ్మరి గుంత వరకు అండర్ డ్రైనేజ్ పనులు చేపట్టడానికి గంగాపురం సుధాకర్‌రెడ్డి అంగీకరించాడు. తర్వాత పనులు చేయలేకపోయాడు. దీంతో గ్రామస్తులు దాతల సహకారంతో అంతర్గత మురుగు కాలువ పనులను పూర్తి చేశారు. దాతల సాయంతో పనులు పూర్తి చేసిన దానికి రికార్డు చేసి గ్రామ పంచాయతీ ద్వారా మళ్లీ ఫండ్ తీసుకోవడానికి కొందరు అధికారులను సంప్రదించి డబ్బులు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. దాతల సహాయంతో చేపట్టిన పనులకు ఎంబీ రికార్డు చేయవద్దని గ్రామస్తులు అధికారులను కోరారు.

**IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE :: RANGA REDDY DISTRICT :: AT :: L.B NAGAR**
**L.G O.P No. 695 OF 2017**

**Between:**
Ponna Balamani ... Petitioner

**A N D**

i). Bonagari Chandra Reddy
ii). Bonagari Hareeshwar Reddy
iii).Bonagari Maheshwar Reddy
... Respondents

**To,**
Bonagari Maheswar Reddy
(Respondent- 3)
S/o. Bonagir Chandra Reddy,
Age about 24 Years, Occ.: Student
All are R/o. H.No 1-69, Kethireddy Pally Village, Moinabad (M),
Ranga Reddy District

Whereas the above named Petitioners has instituted the suit L.G O.P No. 695/2017 against you and the other respondents to **Declare all the respondents in the LG OP land grabbers and further sought a direction to the respondents for delivery of possession of the petition schedule property to them.** You are hereby summoned to appear before the court in person or through an Advocate duly instructed and able to answer all material questions relating to the suit/petition or who shall be accompanied by some person able to answer all such questions on the 20th day of November, 2023 at 10.30 A.M, if you fail to appear before the court, the suit/petition will be heard and determined your absence.

TAKE notice that in default of your appearance, the suit will be heard and determined in your absence.

GIVEN under the hand and seal of this Court, on this the 04th day of October,2023.

**(BY THE ORDER OF THE COURT)**
Sd/-
**Kiran Kumar Gattu**
**M/s. A U M Advocate Associates**
# 3-6-203/1, St. No.15Himayathnagar, Hyd – 29. Telangana State